విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 187 | volume: : 1, Issue: 187 | బుధవారం 04 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## హార్వర్డ్ కెనెడీ స్కూల్ ప్రోగ్రామ్ పూర్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు



**హైదరాబాద్:** ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీకు చెందిన కెనెడీ స్కూల్లో 'లీడర్‌షిప్ ఇన్ ది 21వ శతాబ్దం' ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసిన ఎ. రేవంత్ రెడ్డికి మంత్రివర్గ సహచరులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణా రావు, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్ తదితరులు సీఎం గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కూడా ముఖ్యమంత్రి గారిని కలిసి అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయి నాయకత్వ శిక్షణను పూర్తి చేయడం రాష్ట్ర పాలనకు మరింత దిశానిర్దేశం చేస్తుందని వారు పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి పాలన అనుభవాలు, ఆధునిక నాయకత్వ విధానాలు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల్లో ప్రతిఫలిస్తాయని అభినందన సభలో నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాపాలనలో నవీన ఆలోచనలను అమలు చేస్తూ తెలంగాణను ముందంజలో నిలపాలన్న సంకల్పాన్ని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## హైదరాబాద్ రైల్వే హబ్‌గా మారనుంది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్:** హైదరాబాద్ దేశంలోనే కీలక రైల్వే హబ్‌గా రూపాంతరం చెందబోతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. నగరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2026–27 కేంద్ర బడ్జెట్ ఎన్నికల దృష్టితో కాకుండా 'వికసిత్ భారత్–2047' దీర్ఘకాలిక లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించిందని స్పష్టం చేశారు. ప్రజలు ఆశించే సుస్థిర ప్రగతికి ఈ బడ్జెట్ బాటలు వేసిందన్నారు. బడ్జెట్ అంటే కేవలం ఉచిత పథకాల కోసమే అన్నట్లుగా కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వాస్తవానికి ఈ బడ్జెట్ మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధిపై దృష్టి పెట్టిందని తెలిపారు. గ్రామీణ, పట్టణాభివృద్ధికి సమతుల్య ప్రాధాన్యం ఇచ్చిన బడ్జెట్ ఇదని పేర్కొన్నారు. వీబీ జీ రామ్ జీ ద్వారా ఉపాధి హామీ పథకం నిర్వీర్యమైందని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని కిషన్ రెడ్డి ఖండించారు. ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో 9 శాతం నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30 లక్షల ఇళ్లను కేటాయించామని, మేడారం జాతరకు కేంద్ర ప్రభుత్వం రూ. 3.70 కోట్లు మంజూరు చేసిందని వివరించారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో తెలంగాణ మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించిన కిషన్ రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ దగాల వల్లే సింగరేణి సంస్థ భ్రష్టుపట్టిందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చారని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అది కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలా మారిందని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజా సంపదను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు.

## ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**బాలసోర్:** ఒడిశాలోని బాలసోర్ పట్టణంలో గల ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్మించిన నూతన ఆడిటోరియాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, భద్రత, సాంకేతిక పురోగతి వేగవంతమైతేనే దేశం ముందుకు సాగుతుందని అన్నారు. దేశ పురోగతికి విద్య కీలకమైన ఆధారమని, ఈ దిశగా విశ్వవిద్యాలయాలు ముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉందని స్పష్టం చేశారు. సాంకేతిక అభివృద్ధి, పరిశోధనలు, ఆవిష్కరణల ద్వారా యువత దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాలని రాష్ట్రపతి సూచించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించడంలో విశ్వవిద్యాలయాల పాత్ర అపారమని పేర్కొన్నారు. ఫకీర్ మోహన్ విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన రంగాల్లో మంచి సేవలు అందిస్తోందని ప్రశంసించిన రాష్ట్రపతి, భవిష్యత్తులో మరింత ఉన్నత ప్రమాణాలతో దేశానికి సేవలందించాలని ఆకాంక్షించారు.

## పార్లమెంట్‌లో మాట్లాడనివ్వడం లేదు రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ:** లోక్‌సభలో ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా పాలక పక్షం వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నాయకుడు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా విమర్శించారు. అన్ని డాక్యుమెంట్లను ధృవీకరించి చూపించినప్పటికీ రెండో రోజూ తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం ఒక్కే అజెండాతో పనిచేస్తోందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. తాను మాట్లాడితే ప్రధాని వైఫల్యాలు, అసమర్థత బయటపడతాయన్న భయంతోనే తన గొంతు నొక్కుతున్నారని అన్నారు. ప్రతిపక్ష నేతను మాట్లాడనివ్వకుండా అడ్డుకోవడమే పాలక పక్షం ప్రధాన లక్ష్యంగా మారిందని విమర్శించారు. ప్రతి సమావేశంలోనూ ప్రతిపక్ష ఎంపీలు పార్లమెంట్‌లో ప్రభుత్వ చర్యలను ప్రశ్నిస్తే వారిని సస్పెండ్ చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇది పార్లమెంట్‌ను బుల్డోజ్ చేయడమేనని, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న చర్యగా అభివర్ణించారు. అధికారాన్ని ప్రశ్నించే స్వరం వినిపించకుండా చేయడం ద్వారా సభ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. అయితే ఇలాంటి చర్యలు తమను వెనక్కి నెట్టలేవని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. అధికారాన్ని ప్రశ్నించడం, ప్రజలకు నిజాలను చెప్పడం తమ బాధ్యతని పేర్కొన్నారు. ఈ పాలన పూర్తిగా రాజీపడిన పాలనగా మారిందని ప్రజల ముందే ఎండగడతామని, సత్యాన్ని చెప్పడం ఆపేది లేదని ఆయన స్పష్టం చేశారు.

## కా 226టీ ఒప్పందం విఫలం..



**న్యూఢిల్లీ:** రష్యాతో కుదరాల్సిన కామోవ్ కా 226టీ ఒప్పందం విఫలమైన నేపథ్యంలో, భారత అవసరాలకు ప్రత్యామ్నాయంగా ఏడబ్ల్యూ109 ట్రెక్కర్ఎం హెలికాప్టర్‌ను ఆఫర్ చేయనున్నారు. 3 టన్నుల శ్రేణిలోకి వచ్చే ఈ హెలికాప్టర్, లైట్ యుటిలిటీ హెలికాప్టర్ తరహా వర్గానికి చెందినదిగా నిపుణులు చెబుతున్నారు. అయితే ద్విఇంజిన్ వ్యవస్థతో ఉండటం దీని ప్రధాన ప్రత్యేకతగా పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, కా 226టీ ఒప్పందం కుదరకపోవడంతో రష్యా కూడా కొత్త ప్రతిపాదనతో ముందుకొచ్చింది. ఫ్రాన్స్‌కు చెందిన సాఫ్రాన్ సంస్థ తయారు చేసిన అరియస్ 2జీ1 టర్బైన్‌లకు బదులుగా, రష్యాలోనే అభివృద్ధి చేసిన ఓడీకే□క్లిమోవ్ వీకే□650వి ఇంజిన్‌ను అందించేందుకు సిద్ధమని ప్రకటించింది. ఈ ఇంజిన్ పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో రూపొందించబడిందని రష్యా వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో భారత హెలికాప్టర్ కొనుగోళ్లలో కీలక మార్పులు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు ద్విఇంజిన్ ఏడబ్ల్యూ109 ట్రెక్కర్ఎం ఆఫర్, మరోవైపు రష్యా ప్రతిపాదించిన కొత్త ఇంజిన్ పరిష్కారం మధ్య ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది రక్షణ రంగంలో ఆసక్తిగా మారింది.

## ఎస్ 400, సు 57పై అనుమానాలకు మాస్కో క్లారిటీ



**న్యూఢిల్లీ:** భారత్ వినియోగిస్తున్న అత్యాధునిక రక్షణ వ్యవస్థలు ఎస్–400, సు–57 యుద్ధ విమానాల భవిష్యత్ భద్రతపై నెలకొన్న అనుమానాలకు రష్యా స్పష్టత ఇచ్చింది. ఈ వ్యవస్థల్లో ఉపయోగించే మైక్రోవేవ్ మైక్రోచిప్‌లు, ఎమ్ఎమ్ఐసీలు చైనా ఆధారంగా ఉంటాయన్న ప్రచారాన్ని మాస్కో ఖండించింది. చైనా భాగస్వామ్యం వల్ల భద్రతా లోపాలు తలెత్తుతాయన్న ఆరోపణలు నిరాధారమని రష్యా వర్గాలు వెల్లడించాయి. చైనా తయారీ చిప్‌లు వాడితే సైబర్ గూఢచర్యానికి అవకాశం, సరఫరా గొలుసులో ఆలస్యం, నాణ్యత సమస్యలు, భౌగోళిక రాజకీయ ఒత్తిళ్లు వంటి ప్రమాదాలు ఉంటాయన్న వాదనలు వినిపించాయి. ఇవి భారత్‌కు వ్యూహాత్మక స్వాతంత్ర్యంపై ప్రభావం చూపుతాయన్న ఆందోళన కూడా వ్యక్తమైంది. అయితే ఈ అంశాలన్నింటికీ రష్యా సమాధానం ఇచ్చింది. రష్యా ప్రకటన ప్రకారం, సు–57తో పాటు ఎస్–500 వంటి అత్యాధునిక రక్షణ వ్యవస్థలకు అవసరమైన మైక్రోవేవ్ మైక్రోచిప్‌లను పూర్తిగా దేశీయంగానే తయారు చేయనున్నట్లు తెలిపింది. ఈ ఉత్పత్తి ప్రక్రియ 2027 చివరినాటికి పూర్తిస్థాయిలో అమలులోకి రానుందని పేర్కొంది. తద్వారా విదేశీ ఆధారపడటం పూర్తిగా తొలగిపోతుందని స్పష్టం చేసింది. ఈ పరిణామంతో భారత్–రష్యా రక్షణ భాగస్వామ్యంపై నమ్మకం మరింత బలపడనుందని నిపుణులు భావిస్తున్నారు. చైనా ప్రభావం లేకుండా, స్వచ్ఛమైన సరఫరా గొలుసుతో రక్షణ వ్యవస్థలు అందుతాయన్న హామీ భారత భద్రతా వర్గాలకు ఊరటనిస్తోంది.

# కరాటే శిక్షణతో మానసిక శారీరక అభివృద్ధి




**– ప్రధానోపాధ్యాయురాలు:కంకణాల నీరజ...**

**శంకరపట్నం:ఫిబ్రవరి03(మనవార్త ప్రతినిధి)** విద్యార్థుల శారీరక మానసిక ఎదుగుదలకు కరాటే విద్య ఉపయోగపడుతుందని మొలంగూర్ ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ అన్నారు.మొలంగూర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కరాటే శిక్షణను ప్రారంభించారు.పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ కరాటే శిక్షణ సెల్ఫ్ డిఫెన్స్,స్వీయ రక్షణ ప్రోగ్రామ్ లో భాగంగా ప్రతీ వారం రెండు తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థినీ,విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని,విద్యాభివృద్ధితో పాటు,విద్యార్థుల శారీరక మానసికాభివృద్ధికి మరింతగా ఉపయోగపడుతుందని అన్నారు.పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కంకణాల నీరజ కోరారు.ఈ ప్రోగ్రామ్ లో శిక్షకురాలు యు.ప్రవళిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ రాష్ట్ర అధ్యక్షుడిగా నాగూర్ల ఎన్నిక

**–నాగూర్ల రైతు సమాజానికి మేలు,నాగూర్ల వెంకటేశ్వర్లకు శుభాకాంక్షలు...**

**–టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్....**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 03 మన వార్త ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన నాగూర్ల వెంకటేశ్వర్లకు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.



మంగళవారం ఎల్కతుర్తి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సూకినే సంతాజి అదేవిధంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి కోదాటి మాధవరావు, నాయకులతో కలిసి హనుమకొండలోని ఆయన నివాసంలో నాగూర్ల వెంకటేశ్వర్లకు హృదయపూర్వకంగా శాలువాతో సన్మానించి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు అందించడంలో ఫర్టిలైజర్ షాపు వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అలాంటి బాధ్యతాయుతమైన పదవికి నాగూర్ల వెంకటేశ్వర్లు ఎన్నిక కావడం రైతు సమాజానికి ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సమస్యలను గుర్తించి పరిష్కార దశగా ఆయన సమర్థవంతంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫర్టిలైజర్ రంగంలో ఉన్న అనుభవం సేవాభావం నాయకత్వ లక్షణాలతో నాగూర్ల వెంకటేశ్వర్లు ఈ పదవికి పూర్తిగా న్యాయం చేస్తారని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా కమిటీ విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మరోసారి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలంగాణ రైతు రక్షణ సమితి నాయకులు తెలిపారు.

## వడియారం మోడల్ గర్ల్స్ హాస్టల్‌లో ANM పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం




**చేగుంట, ఫిబ్రవరి 03:( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా, చేగుంట మండల పరిధిలోని వడియారం తెలంగాణ మోడల్ గర్ల్స్ హాస్టల్‌లో ఖాళీగా ఉన్న ANM పోస్టు భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు హాస్టల్ ఇన్‌ఛార్జ్ స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు **విద్యార్హత :** అభ్యర్థులు ANM కోర్సు లేదా B.Sc నర్సింగ్ పూర్తి చేసి ఉండాలి.దరఖాస్తు విధానం: ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా హాస్టల్ కార్యాలయంలో సంప్రదించవచ్చు లేదా ఫోన్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు.దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఫిబ్రవరి 08 అని తెలిపారు, అర్హత కలిగిన అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం హాస్టల్ వార్డెన్ స్వాతి 6300981605 నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు. నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

# రామయంపేట మున్సిపాలిటీ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం...



**–జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్...**

**రామాయంపేట ఫిబ్రవరి 3 (మన వార్త ప్రతినిధి)** జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ , రామాయంపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మంగళవారం బీ ఫారాలు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ చిట్కుల మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందడం జరిగిందని రామయంపేట మరింత అభివృద్ధి చెందాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ అభ్యర్థి చైర్మన్ అయితేనే మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ కొన్ని కోట్ల రూపాయలు నిధులు కేటాయించి అభివృద్ధి పరచడం జరిగిందని మరింత అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నారని మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు, ఈ –కార్యక్రమంలో ఇంచార్జి చిటుకుల మహిపాల్ రెడ్డి , పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, నాయకులు సరాఫ్ యాదగిరి,ఉప్పల రాజేష్,బైరం కుమార్,యాదగిరి, రమేష్ రెడ్డి, గజవాడ నాగరాజు,మధునాల స్వామి గౌడ్,దాకి స్వామి, వెంకుగారి శ్రీధర్ రెడ్డి,కమ్మరి రమేష్, కమల్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం...



**మెదక్ ఫిబ్రవరి 3 మన వార్త ప్రతినిధి**పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ వుంటుందని అధికారపార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న శంకరం పేట్ మండలం మీర్జా పల్లి మాజీ సర్పంచ్ పోతారాజు జనార్దన్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల లో భాగంగా మంగళవారం మెదక్ పట్టణములోని 27వ వార్డ్ లొ ఇంటిశీటా ప్రచారం చేపట్టారు, ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మెదక్ పట్టణంలోని 27వ వార్డులో శ్రీమతి ఐతారం లలిత పక్షాన ఎన్నికల ప్రచారంలో పాల్గనడం జరిగిందని న్నారు. మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని వివరించారు.. ఈ ప్రచారంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్, అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి ముత్తిగల రామచందర్, చిన్న శంకరంపేట ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కాడిగల మల్లేష్ ,కర్న సాయిలు, తొర్రి పద్మారావు , ఖాజాపూర్ మాజీ ఎంపిటిసి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు

# విధుల్లో చేరిన ఏఎస్ఐ పంపరి చంద్రశేఖర్




**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 03 :**చందుర్తి పోలీస్ స్టేషన్ లో ఎ.ఎస్.ఐ గా పనిచేసిన పంపరి చంద్రశేఖర్ బదిలీ పై వచ్చి మంగళవారం ఎల్లారెడ్డిపేట ఏఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు, ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా పనిచేసిన పాషా సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. గతంలో చంద్రశేఖర్ కానిస్టేబుల్ గా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో సమర్థ వంతంగా విధులు నిర్వర్తించి పై అధికారుల మన్ననలను పొంది పోలీస్ శాఖ నుంచి ప్రశంసలు అందుకున్నారు,

# పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ



**మన వార్త ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మండలం ఫిబ్రవరి:03** ఈ రోజున సిరిసిల్ల డి.ఎస్.పి కె, నాగేంద్ర చారి గారి ఆదేశానుసారం ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ధూమాల, బండ లింగంపల్లి గ్రామాలలో గల పాఠశాలలో, ఎల్లారెడ్డిపేట సీఐ బి.శ్రీనివాస్ గౌడ్ గారు, ఎల్లారెడ్డిపేట ఎస్సై కే.రాహుల్ రెడ్డి గారు పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించి, వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో నిర్వహించబడింది. ప్రజాసేవతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా పోలీస్ శాఖ విద్యా ప్రోత్సాహక కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని ఈ సందర్భంగా సిఐ గారు ,ఎస్ఐ గారు తెలియజేసినారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు



**ఫిబ్రవరి03; హన్మకొండ జిల్లా; పరకాల టౌన్ మన వార్త ప్రతినిధి** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు బిఆర్ఎస్ పార్టీకి చెందిన మైనారిటీ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. మున్సిపల్ ఎన్నికల్లో పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం అని పిలుపునిచ్చారు. పరకాల అభివృద్ధి దిశగా టిఆర్ఎస్, బిజెపి నాయకులు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎండి సబీర్,ఎండి ఖదీర్,ఎండి ఇర్ఫాన్,ఎండి యాకూబ్,ఎండి సమీర్, సద్దాం, తయ్యబ్, వసీం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## మార్కుక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి



**–ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి...**

**–రోగులకు తగిన మందులు అందించాలి...**

**సిద్దిపేట జిల్లా,ఫిబ్రవరి 3, మన వార్త ప్రతినిధి** జిల్లాలో గర్భస్థ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేలా ప్రతి ఒక్కరు పని చెయ్యాలని మెడికల్ ఆఫీసర్ సిబ్బంది ఎఎన్ఎం లను జిల్లా కలెక్టర్ కె.హైమావతిఆదేశించారు.మార్కుక్ మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోపల అన్ని గదులు తనికి చేశారు. ఇప్పటివరకు ఎంత ఓపి చూశారని మెడికల్ ఆరా తీశారు. వైద్య పరికరాలు మందులు సమకూర్చుకుని రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయవేళలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఆయా గ్రామాల్లోని గర్భస్థ మహిళల ఆరోగ్య స్థితి గతులను పర్యవేక్షణ చెయ్యాలని ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో ప్రసవం చేసుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రికి ఒక్క మహిళ కూడా వెళ్లకుండా పని చెయ్యాలని మెడికల్ ఆఫీసర్ ఏ ఎన్ ఎం లను ఆదేశించారు. అన్ని జిల్లా జనరల్ ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డాక్టర్ సిబ్బంది పైన యాక్షన్ తీసుకోవాల్సిందిగా డి ఎం అండ్ ఎచ్ ఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు.

## మార్కుక్ మండల్ కస్తూరిబా గాంధీబాలికలవిద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన... జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 3, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల



విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్నం, క్యారెట్ కూర, పప్పు, సాంబారు లను తనికి చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం సరుకులు అందించారా అని ఆరా తీశారు. కొలత ప్రకారం ఇచ్చిన కూరగాయలు చేసిన వంటకు అస్సలు పొంతనే లేదని ఎస్ఓ పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టాక్ రిజిస్టర్ చెక్ చేశారు. రిజిస్టర్లో రాయకుండా ఇష్టానుసారంగా కూరగాయకు సరుకులు అందిస్తారా అని మండిపడ్డారు. ఏదో వంట మొక్కుబడిగా ఎంతో కొంత అన్నం కూరలు చేసి పిల్లలకు పెడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. విద్యార్థుల హాజరు ప్రకారం వంట చేయలేదని రిజిస్టర్ రాయనందుకు గాను ఎస్ ఓ పైన యాక్షన్ తీసుకోవాల్సిందిగా డీఈఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. తరుచు కేజీబీవి నీ విసిట్ చెయ్యాలని ఏం ఈ ఓ ను ఆదేశించారు. రోజు మెనూ పాటిస్తూ విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు మరల ఆహారం కూర్చున్న వద్దకు వెళ్లి వడ్డించాలని విధుల్లో నిర్లక్ష్యం ప్రతి ఒక్కరి పైన యాక్షన్ తప్పదని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

# 7వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ఎన్.సి. సంతోష్ ఉధృత ప్రచారం



**గజ్వేల్, ఫిబ్రవరి 3 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 7వ వార్డు (ఎర్రవల్లి, సింగారం) బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎన్.సి. సంతోష్ మంగళవారం తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్తూ, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో ప్రజలు కేసీఆర్ హయాంలో అందిన సంక్షేమ పథకాలను గుర్తు చేసుకుంటున్నారని, గత ప్రభుత్వ పాలనే బాగుందని ప్రజలు స్వచ్ఛందంగా చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ఎలాంటి అభివృద్ధి జరగలేదని, గజ్వేల్ అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం ఆమడదూరంలో నిలిపివేసిందని మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి కేటాయించిన నిధులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిలిపివేసిందని, ఇది గజ్వేల్ అభివృద్ధికి గొడ్డలి పెట్టు అని ఆయన ఆరోపించారు. వార్డు ప్రజలు కాంగ్రెస్ తీరును గమనిస్తున్నారని, ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని సంతోష్ ధీమా వ్యక్తం చేశారు. వార్డు ప్రజలు స్వచ్ఛందంగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్నట్లు తెలిపారు. వార్డులో ఏ సమస్య వచ్చినా నా సొంత సమస్యగా భావించి పరిష్కరిస్తాను. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తాను అని సంతోష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఫిట్నెస్ గ్రూప్ ఆర్థిక సహాయం



**గజ్వేల్ ఫిబ్రవరి 3 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్ లో చెక్ పోస్ట్ నర్సయ్య కుమారుడు ప్రశాంత్ ఇటీవల అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఫిట్నెస్ టీం సభ్యులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించి తక్షణ సహాయంగా 10,000 రూపాయలు అందజేశారు, ఈ సందర్భంగా ఫిట్నెస్ టీం సభ్యులు మాట్లాడుతూ యువకుడు ప్రశాంత్ అకాల మరణం బాధాకరం అని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఫిట్నెస్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కామ్రేడ్ కొంగర భాగ్యమ్మ మృతి



**–సిపిఎం నివాళి...**

**మధిర ఫిబ్రవరి 3( మన వార్త ):**మధిర మండల పరిధి మల్లారం గ్రామానికి చెందిన కామ్రేడ్ కొంగర భాగ్యమ్మ (55) కొంతకాలంగా ఆరోగ్యంతో బాధపడుతూ ఈరోజు ఉదయం మృతి చెందారు. ఆమె మృతి చెందారు అనే వార్త తెలుసుకున్న సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, సిపిఎం మధిర మండల కార్యదర్శి మందా సైదులు మల్లారం గ్రామంలో ఉంచిన కొంగర భాగ్యమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొంగర భాగ్యమ్మ పార్థివ దేహం వద్ద నివాళులర్పించిన వారిలో సర్పంచ్ మందడపు లక్ష్మి, మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర రావు, షేక్ ఉద్దండ సాహెబ్, గౌరరాజు, ధన లక్ష్మి తదితరులు ఉన్నారు.

## సాధారణ కాన్పులు చేయించాలి

**– ఆశాలకు అవగాహన సదస్సులో: వైద్యురాలు శ్రావణి...**

**శంకరపట్నం:ఫిబ్రవరి03(మనవార్త ప్రతినిధి)** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ కాన్పు సంఖ్యను



పెంచాలని కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శ్రావణి ఆశా కార్యకర్తలకు సూచించారు. కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆశ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. గర్భిణీ స్త్రీలను ప్రతినెలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్ష నిర్వహించుకొని మందులు వాడాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండా నీటి నిల్వ లేకుండా ప్రతి శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ పీఠంపై గులాబి జెండా ఎగరడం ఖాయం: ఎన్.సీ. రాజమౌళి

**–గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుంది...**

**–7వ వార్డు అభ్యర్థి ఎన్.సీ. సంతోష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించండి...**

**గజ్వేల్, ఫిబ్రవరి 3 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించి, మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగరవేయడం




ఖాయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎన్.సీ. రాజమౌళి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు (ఎర్రవల్లి, సింగారం) లో జరిగిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన కౌన్సిలర్ అభ్యర్థి ఎన్.సీ. సంతోష్ కుమార్ కు తమ అమూల్యమైన ఓటును 'కారు' గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, ముఖ్యంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందని రాజమౌళి గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో నాణ్యమైన సీసీ రోడ్లు, ఇంటింటికి నల్లా కనెక్షన్, విద్యుత్ దీపాలు, గజ్వేల్ రింగ్ రోడ్, మోడ్రన్ బస్టాండ్. విద్యార్థులకు మెరుగైన విద్య కోసం ఎడ్యుకేషనల్ హబ్, మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంటు, కెసిఆర్ కిట్, బీసీ బంధు. మహతి ఆడిటోరియం నిర్మాణం. ఇలా ఎన్నో పథకాలు అందించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రజలంతా ఏకమై కారు గుర్తుకు ఓటు వేసి, మున్సిపాలిటీలోని 20 మంది కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కేశవపట్నం సమ్మక్క జాతర ఆదాయం రూ.15,93,152



**శంకరపట్నం:ఫిబ్రవరి03(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలం కేశవపట్నం సమ్మక్క-సారలమ్మ జాతర ఆదాయం రూ. 15,93,152 వచ్చినట్లు జాతర కమిటీ చైర్మన్ గుర్రం స్వామి తెలిపారు. మండలంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం కేశవపట్నం సమ్మక్క-సారలమ్మ హుండీలను అధికారులు, గ్రామపంచాయతీపాలవర్గం, పోలీసుల సమక్షంలో దేవదాయ శాఖ అధికారులు లెక్కించారు. హుండీ ఆదాయం రూ. 9,25,092, వేలం ద్వారా రూ. 1,91,500, ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ. 3,75,250, కేశఖండనం టికెట్ల ద్వారా రూ. 35,370, మొక్కుబడి టికెట్ల ద్వారా 65,940 ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎమ్మార్వో సురేఖ, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో మారుతి రావు, సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, ఉప సర్పంచ్ విజయ్ కుమార్, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చందుర్తి మండల అధ్యక్షులుగా గడికంటి జోషఫ్



**చందుర్తి, ఫిబ్రవరి 03,మన వార్త.**చందుర్తి మండలం లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకులు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నేదురి మధు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గసికంటి జోషఫ్, ఉపాధ్యక్షులుగా చెన్నవేణి నరేష్, ప్రధాన కార్యదర్శిగా అరెల్లి సత్తయ్య, కోశాధికారిగా ఏనుగుల శ్రీనివాస్, ప్రచారకార్యదర్శిగా మల్యాల కమలాకర్, సహాయక కార్యదర్శిగా పొక్కిలి ప్రవీణ్ ఎన్నికయ్యారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు మధు కి తోటి మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్పు క్రీడలు నిర్వహణపై నియోజకవర్గ సమావేశం



**మధిర ఫిబ్రవరి03 ( మన వార్త)** మధిర నియోజకవర్గ స్థాయి సీఎం కప్పు టోర్నమెంట్ ఫిబ్రవరి 5, 6 తేదీలలో మధిర ఇండోర్ స్టేడియంలో జరుగుతాయని మధిర ఎంపీడీవో వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అదికారి వై. ప్రబాకర్ మంగళవారం తెలిపారు. నియోజకవర్గం స్థాయిలో ఐదు మండల వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం ఇండోర్ స్టేడియంలో జరిగింది. ఈ సమావేశంలో ఫిబ్రవరి 5వ తేదీన కబడ్డీ ఖో ఖో, వాలీబాల్ క్రీడలు మొదటి రోజు జరుగును. రెండవ రోజు 6 తేదీన షటిల్, క్యారమ్, చెస్, అద్లెటిక్స్,పోటీలు జరుగును. క్రీడాకారులకు బోజన వసతి కలదు. ఈ క్రీడల్లో క్రీడాకారులుమొత్తం 480 మంది క్రీడాకారులు, 50 మంది అధికారులు పాల్గొంటారు. ఖో ఖో వాలీబాల్ పోటీల్లో పాల్గొన్నవారు 1/1/2008 తరువాత జన్మించిన వారు మాత్రమే అర్హులు అని, కబడ్డీ పురుషులు 85 కేజీలు మహిళలు 75 కేజీ లు బరువు లోపల ఉండాలి అని ఆర్గనైజింగ్ సెక్రటరీ వై. చిన్ని తెలిపారు. ఈ కార్యక్రమం లో యస్ జి యఫ్ సెక్రటరీ వై రామారావు, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మారాబత్తుల జమలయ్య, శ్రీనివాస్ రావు, చైతన్య, బి. శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్, క్రిష్ణా రావు, నాగేశ్వరావు,రవికుమార్, మాదవ రావు, రవి, నరసింహ రావు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుందాం




**–గ్రూపులను పక్కన పెట్టి గెలుపే లక్ష్యంగా శ్రమిద్దాం...**

**– గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి...**

**గజ్వేల్ ఫిబ్రవరి 3 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శ్రమిద్దామని మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అభ్యర్థులకు మద్దతుగా వివిధ వార్డులో ఆయన ప్రచారం చేసిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వగా, గ్రూపులకతీతంగా కష్టించి పని చేద్దామని స్పష్టం చేశారు. కులాలు, మతాలకు అతీతంగా అభ్యర్థులను బరిలో దింపగా, 20 వార్డుల్లో స్థానిక అంశాలపై అవగాహన ఉన్న వారికి అవకాశం కల్పించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, గజ్వేల్ అభివృద్ధికి అవసరమైన నిధులను సీఎం రేవంత్ రెడ్డి మంజూరి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలను ప్రజల ముందు ఉంచాలని సూచించారు. అంతేగాకుండా గత రెండేళ్లుగా కెసిఆర్ స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో పాటు ప్రభుత్వశీ కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకుంటున్నట్ల విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని, సర్వం కోల్పోయిన ముంపు బాధితుల సమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, రేషన్ కార్డులు వర్తింపజేయనుశీడగా, పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని వివరించారు

## నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలి



**–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్...**

**మంచిర్యాల, ఫిబ్రవరి 03 (మన వార్త ప్రతినిధి):**రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా తయారీ ప్రక్రియను మున్సిపల్ కమిషనర్ సంపత్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులకు సంబంధించి ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ పకడ్బందీగా చేపట్టాలని, నిర్దేశిత సమయంలోగా ప్రక్రియ పూర్తి చేసి నిబంధనల ప్రకారం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియ పూర్తిగా వీడియోగ్రఫీ చేయడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం. 08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలకు సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం బెల్లంపల్లి పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో నిర్మిస్తున్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం భవన నిర్మాణ పనులను సందర్శించి వంటశాల, ఇతర పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. తదనంతరం కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు మంజూరైన భోజనశాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని రేగులగూడ గ్రామంలో గల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి పాఠశాలకు మంజూరైన అదనపు గదుల నిర్మాణ ప్రక్రియను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై పారుతున్న సాగు నీరు,వాహన చోదకులకు పొంచి ఉన్న ప్రమాదం

**–వ్యవసాయ దారుడు చిగుర్ల(నత్తి మల్లేశం)...**

**చందుర్తి, ఫిబ్రవరి 03,మన వార్త.**చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో సనుగుల, రామారావ్ పెల్లి సరిహద్దు భూముల్లో (తాళ్లల్ల పోచమ్మ కు) వెళ్లే దారిలో నిత్యం సాగు నీరు రోడ్డు పైకి రావడంతో వ్యవసాయ దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా సాగు నీరు వృథాగా పారుతూ, రోడ్డు పైన నిలిచి బురద మాయం అవుతుంది. మట్టి రోడ్డు గుంతలు పడి నీరు నిలిచి ఉండడం వల్ల వ్యవసాయ దారులకు వాహనచోదకులకు ప్రాణ సంకటంగా మారింది. దీని కారణంగా అటు వైపు వచ్చిపోయే వాహన దారులకు ప్రమాదం పొంచి ఉందని కిష్టంపేట కు చెందిన వ్యవసాయ దారుడు చిగుర్ల(నత్తి) మల్లేశం మంగళవారం ఆవేదన వ్యక్తం చేసాడు. ఆ వైపు వెళ్లే వ్యవసాయ దారులు, రాకపోకలు సాగించే టూవీలర్, స్లిప్ కావడం తో పాటు ఫోర్ వీలర్ వాహన చోదకులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకుని బురద గుంతలను దాటుతున్నారు. నిత్యం నీరు వృథాగా పారుతున్న నేపథ్యంలో పలువురు రైతులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సాగు నీరు రోడ్డు పైకి రాకుండా నియంత్రించాలని అధికారులను కోరుతున్నానని ఈ సందర్భంగా తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వార్డు సభ్యులు



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 3, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన చింతకాయల కనకయ్య గత కొన్ని రోజుల క్రితం జరిగిన ప్రమాదంతో అంగవైకల్యంతో జీవనంసాగిస్తున్నాడు. విషయం తెలుసుకున్న పాములపర్తి గ్రామ వార్డు సభ్యులు చిన్న బోయిన మల్లేశం, మ్యాకాల శ్రీనివాస్, దండు కరుణాకర్ 6000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. చిన్నబోయిన కృష్ణ 50కిలోల బియ్యం అందజేసి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు.

## ఫిబ్రవరి 5 నాటి చలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ ను జయప్రదం చేయండి

**-టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్....**



**రాజన్న సిరిసిల్ల ఫిబ్రవరి 03 (మన వార్త)** ఆల్ ఇండియా జాయింట్ ఆక్షన్ కమిటీ ఆఫ్ టీచర్ ఆర్గనైజేషన్స్(ఏ ఐ జాక్టో) ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ లు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. విద్య హక్కు చట్టం అమలు కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు నివ్వాలన్నారు.సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. జాతీయ విద్యా విధానం 2020 ని విరమించుకోవాలని, ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల మూసివేతను మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల పనులు అప్పగించకూడదన్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయ, ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, వారికి కనీస వేతన స్కేలు అమలు చేయాలన్నారు. ఎనిమిదవ సెంట్రల్ పే కమిషన్ ను సకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ సంఘాలన్నీ ఐక్య కార్యాచరణ సమితిగా ఏర్పడి ఫిబ్రవరి 5వ తేదీన పార్లమెంటు మార్చ్ కార్యక్రమాన్ని జాతీయస్థాయిలో నిర్వహించ తలపెట్టినందున వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిమంది ఉపాధ్యాయులు హాజరవుతారని,రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి కూడా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న నారాయణ,

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించండి

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....**

**-26 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన విప్.....**



**వేములవాడ ఫిబ్రవరి 03 (మన వార్త)**మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు..మంగళవారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు..వారు మాట్లాడుతూ ఈ నెల 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు..రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది, వేములవాడ లో నేను ఎమ్మెల్యే గా ఉన్నాను పట్టణంలో, రాజన్న ఆలయం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని,అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు..గతంలో బీజేపీ,బీఆర్ ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చారని,గతంలో వారికి అవకాశం ఇస్తే వేములవాడ పట్టణ అభివృద్ధిని విస్మరించరని,ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత చేసిన అభివృద్ధి పనులను బేరీజు వేసుకోవాలన్నారు.రాజన్న ఆలయాన్ని 4 ఎకరాల విస్తరణలో అభివృద్ధి చేస్తున్నామని,ఒక కన్ను రాజన్న ఆలయం ఇంకో కన్ను పట్టణ అభివృద్ధిగా ముందుకు పోతున్నమని వెయ్యి సంవత్సరాల పాటు ఉండేలా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అన్నారు..50 ఏళ్ల రాజన్న భక్తులు,పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయని,ప్రజలు కోరుకొనే విధంగా అభివృద్ధి చేస్తున్నాం అన్నారు.పట్టణ ప్రజలు మీకు విజ్ఞప్తి చేస్తున్నాను, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి, మీ వార్డు అభివృద్ధి చేసే బాధ్యత నాదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ కి వేయాలని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు వేములవాడ ఎమ్మెల్యే గా నేను మీకు అండగా ఉన్న ,నాకు చెయ్యి తిరిగే విధానంగా అధికార పార్టీ అభ్యర్థులను గెలిపించలని పిలుపునిచ్చారు..

## 2 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన గోలి మమత సంతోష్

**-గోలి మమత సంతోష్ కు పెరుగుతున్న మద్దతు...**



**గజ్వేల్ ఫిబ్రవరి 03 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2 వ వార్డ్ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గోలి మమత సంతోష్ పోటీ చేస్తున్నారు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు ఉన్నారని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని ఏ ఇంటికి వెళ్లిన కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇస్తున్నారని 2 వ వార్డు ప్రజలకు సేవ చేయడం కోసం కౌన్సిలర్ గా పోటీ చేయడానికి మీ ముందుకు వస్తున్నామని ప్రజలు ఆశీర్వదించి 2 వ వార్డు ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఎదుగుదలతో పాటు సమాజ అభివృద్ధికి పాటుపడాలి...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 3 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తి నైపుణ్యాలు సామర్థ్యాలను పెంచుకునేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించారు, అదేవిధంగా దేశ నిర్మాణంలో యువత శక్తి పాత్ర అనే అంశంపై విద్యార్థులకు బోధించడం జరిగింది విద్యార్థులు వివిధ రంగాలలో అభివృద్ధి చెందాలని నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలుగా ఎదగాలని సూచించారు, వివిధ దేశాలలో వివిధ నాయకులు మీద రంగాలలో అభివృద్ధి చెందిన ప్రముఖుల ను ఉదాహరణగా సూచిస్తూ జీవితంలో తల్లిదండ్రులు, గురువులను మరవరాదని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఇంటర్మీడియట్ తర్వాత వివిధ విద్య ఉపాధి అవకాశాల గురించి విద్యార్థులకు ఆకట్టుకునే విధంగా ఆయన బోధించారు ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు లింగమయ్య, భానుమతి, శివరంజని, రేఖ, అశోక్, వేణు, శ్రీనివాస్, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 2 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించిన గాడి పల్లి కళ్యాణి భాస్కర్



**గజ్వేల్ ఫిబ్రవరి 03 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2 వ వార్డ్ కౌన్సిలర్ బిజెపి పార్టీ అభ్యర్థిగా గాడి పల్లి కళ్యాణి భాస్కర్ పోటీ చేస్తున్నారు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు బిజెపి పార్టీ వైపు ఉన్నారని మీకు నిరంతరం అందుబాటులో ఉంటూ మీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని నన్ను ఆశీర్వదించి నాకు ఒక్క అవకాశం ఇవ్వండి ఓటు వేయడం మీ వంతు అభివృద్ధి చేయడం నా వంతు మీరూ అందరూ నన్ను ఆశీర్వదిస్తారని ఆశా భావంతో ఎదురుచూస్తున్నాను ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి26 వ వార్డును అభివృద్ధి చేసి చూపిస్తా



**-26వ వార్డు అభ్యర్థి మామిండ్ల అమర్ల లక్ష్మీ రాజం...**

**వేములవాడ ఫిబ్రవరి 03 (మన వార్త)** వేములవాడ లోని 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా, బీజేపీ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మామిడ్ల అమర్ల - లక్ష్మీరాజం పోటీ చేస్తున్నారు నన్ను ఈ మున్సిపల్ ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేసారు మీ వాడకట్టులోని మనిషిగా మీకు నిరంతరం అందుబాటులో ఉంటూ మీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తారని నన్ను ఆశీర్వదించి నాకు ఒక్క అవకాశం ఇవ్వండి ఓటు వేయడం మీ వంతు అభివృద్ధి చేయడం నా వంతు మీరూ అందరూ నన్ను ఆశీర్వదిస్తారని ఆశా భావంతో ఎదురుచూస్తున్నాను ఈ సందర్భంగా అన్నారు.

## తెలంగాణ రైతు రక్షణ సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్ ప్రసాద్ రావు



**-టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్....**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 3 మన వార్త ప్రతినిధి** తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా క్యాలెండర్ను తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక తహసీల్దార్ ప్రసాద్ రావు చేతుల మీదుగా రైతు రక్షణ సమితి నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రైతు రక్షణ సమితి నిరంతరం కృషి చేస్తుందని రైతుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. రైతులకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపడుతూ ప్రభుత్వానికి రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజేస్తామని వారు పేర్కొన్నారు. అదేవిధంగా తాసిల్దార్ మర్యాదపూర్వకంగా రైతు నాయకులతో ముచ్చటించి విధివిధానాలు చర్చించుకుని రైతు నాయకులను ఏదైనా కార్యక్రమం చేపట్టే ముందు మాకు కూడా తెలియజేయాలని వివరించారు. ప్రజల పట్ల ముందుండి కార్యక్రమాలు చేపడుతున్నారు అని రైతు రక్షణ సమితి నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా ఉపాధ్యక్షుడు హింగే రవీందర్, వేముల శ్రీనివాస్, దూలం ప్రభాకర్, వేముల రమేష్, తక్కెళ్ళపల్లి పుల్లారావు, మేకల మొగిలి, ఆడెపు కపివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మన ప్రాంత వ్యక్తి ముఖ్యమంత్రి ఉండడం మన అదృష్టం కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



**-చైర్మన్ అభ్యర్థి రత్నమాల బృంగి ఆనంద్ కుమార్...**

**కల్వకుర్తి ఫిబ్రవరి 3 మన వార్త ప్రతినిది** కల్వకుర్తి పట్టణంలోని 16వ వార్డులో పసుల లలిత వెంకట్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవాలని కల్వకుర్తి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి రత్నమాల బృంగి ఆనంద్ కుమార్ ఇంటి ఇంటి ప్రచారం చేపట్టారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ప్రాంత వ్యక్తి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండడం ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి ఉండడం మన అదృష్టమని అధికారం లో ఉన్న పార్టీకి ఓటు వేస్తే 16వ వార్డు ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడం తన బాధ్యతగా భావించి శరవేగంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతానని బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ అన్నారు.పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ వుంటుందనిఅధికారపార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పసుల లలిత వెంకట్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని 16వ వార్డు అభివృద్ధికి పాటుపడాలని మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని వివరించారు.ఈ ప్రచారంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 16వ వార్డుప్రజలుతదితరులుపాల్గొన్నారు

# చదువుకో తెలంగాణ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**మందమర్రి, ఫిబ్రవరి 03 (మన వార్త ప్రతినిధి):**శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్ టెన్త్ క్లాస్ చదువుకో తెలంగాణ వాల్ పోస్టర్లను మంగళవారం మండలంలోని పొన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయ్ రఫెల్ రెడ్డి, పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు, ఆదిల్ పేట గ్రామ సర్పంచ్ నేండుగురి పున్నం, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మంచిర్యాల బ్రాంచ్ మేనేజర్ పేట ప్రసాద్ లు హాజరై, కార్యక్రమ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో మిషన్ టెన్త్ క్లాస్ చదువుకో తెలంగాణ కార్యక్రమం నిర్వహిస్తూ, పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం 2.2 కోట్ల అందించడం గొప్ప కార్యక్రమాని అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డెవలప్మెంట్ అధికారి శెట్టి సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఈద లింగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాన్ని నడిపిన 08 మందికి 81,500/- జరిమానా



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 3, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ఎనిమిది మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా మంగళవారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 08 మందికి 81,500/- జరిమానా విధించారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఒకరికి 5,000/- జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడంజరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## శ్రీ భీమేశ్వర ఆలయంలో మహా శివరాత్రి జాతరకు వేములవాడ ఏ.ఎస్.పి రుత్విక్ సాయి ఐపీఎస్ కు ఆహ్వానం...



**వేములవాడ జనవరి 03 (మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో జరగబోయే మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ ఏ.ఎస్.పి. రుత్విక్ సాయి ఐపీఎస్ ని ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ బ్రహ్మన్న నివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ భీమేశ్వర ఆలయంలో పూజలు...



**వేములవాడ జనవరి 03 (మన వార్త)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రానున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భీమేశ్వర ప్రధాన ఆలయానికి వచ్చే భక్తులు, వృద్ధులు, దివ్యాంగులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీల్‌చైర్ సదుపాయంతో నూతనంగా ఏర్పాటు చేసే ర్యాంపును పరిశీలించారు. అలాగే లడ్డూ కౌంటర్, పార్కింగ్ ప్రాంతాలు, క్యూ లైన్లు, చలువ పందిళ్లు, టెంట్లు, వీఐపీ రోడ్డు, టాయిలెట్స్, శివార్చన స్టేజీ, నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూ లైన్లు, పార్వతీపురం ధర్మశాల రోడ్డుతోపాటు ఆలయ పరిసరాల్లోని వివిధ ప్రాంతాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. భీమేశ్వర స్వామి వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రోటోకాల్ కార్యాలయంలో 1000 రూపాయలు వేద ఆశీర్వచనం, 500 రూపాయలు స్పెషల్ కోడె, 300 రూపాయలు స్పెషల్ దర్శనం టికెట్స్ అందుబాటులో ఉన్నట్లు అధికారుల ద్వారా తెలుసుకున్నారు. భీమేశ్వర ఆలయంలో పూజలు అనంతరం శ్రీ భీమేశ్వర స్వామివారిని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్ రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈలు శాంతయ్య, వరప్రసాద్, ఆలయ డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు జయకుమారి, శ్రావణ్ కుమార్, బ్రహ్మం అన్న శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఏర్పాట్లు: లడ్డు సత్రంలో విస్తృత పారిశుద్ధ్య చర్యలు..



**వేములవాడ జనవరి 03 (మన వార్త)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో రాబోయే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆలయ లడ్డు సత్రంలో 1500కు పైగా లడ్డు ట్రేలు వేడి నీరు మరియు సర్ఫ్ ఉపయోగించి శుభ్రపరచి పారిశుద్ధ్య చర్యలు నిర్వహించారు. ఈ పనులను ఆలయ లడ్డు సత్రం ఔట్సోర్సింగ్ ఉద్యోగులు చేపట్టగా, పనుల నాణ్యతను సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భక్తులకు పరిశుభ్రమైన ప్రసాదం అందించాలనే లక్ష్యంతో ఈ చర్యలు చేపట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, జరపాలి..



**-సిద్దిపేట పోలీస్ కమిషనర్...**
**-ఎస్ రష్మీ పెరుమాళ్,ఐపీఎస్....**

**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 3, మన వార్త ప్రతినిధి** మున్సిపల్ ఎన్నికలు -2026 సందర్భంగా, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయుటకు ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించుటకు ముఖ్య సూచనలు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే తప్పనిసరిగా సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. ప్రచారానికి ఉపయోగించే వాహనాలకు అనుమతి కొరకు సంబంధిత అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కి దరఖాస్తు సమర్పించి, తప్పనిసరిగా అనుమతి పొందవలెను. ముందస్తు అనుమతి లేకుండా ఎవరైనా ర్యాలీలు లేదా సమావేశాలు నిర్వహించినట్లయితే, అట్టి వాళ్ల పై ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి. ఈ చర్యలు ఎన్నికల ప్రక్రియ యొక్క పవిత్రతను కాపాడటానికి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడటానికి ఉద్దేశించబడినవి. పోటీ చేయు అభ్యర్థులు మద్దతుదారులు ఎన్నికల నియమాలను చట్టాలను గౌరవించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని కోరడమైనది.

## సీసీ రోడ్డు ప్రారంభించిన సర్పంచ్ రాజేశ్వరి, ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్



**కల్వకుర్తి ఫిబ్రవరి 3 మన వార్తా ప్రతినిధి** అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో నూతన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్,ఉపసర్పంచ్ విజయ్ రాథోడ్,ఏ.ఈ అభిషేక్. ఇంచార్జి ఎం.పీ.ఓ లక్ష్మణ్.కార్యదర్శి జగన్ లతో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి,గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గ్రామాలకు ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు మల్లేష్,ప్రేమలత. జయందర్.సితి. కవిత మణిపాల్.సీతారాం.భారతి మణిపాల్.దేవేందర్.తావుర్య. మరియు మాజీ సర్పంచ్ అంబర్ సింగ్. పరమేష్.విజయ్. భాస్కర్.హరిలాల్.పాండు. కుమార్.లాలు. భీమ. పంతు తదితరులు పాల్గొన్నారు

## పంట ఉత్పత్తుల కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి



**మంచిర్యాల, ఫిబ్రవరి 03 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలో వరి ధాన్యం, పత్తి పంటల కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తో కలిసి జిల్లా పౌరసరఫరాలు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, మెప్మా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం, పత్తి పంటల కొనుగోలు కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధరతో పంట కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో పత్తి పంట దిగుబడి అంచనా వేయాలని, తదనగుణంగా కొనుగోలు కొరకు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు కొనుగోలు ప్రక్రియలో భాగంగా రైతులకు టోకెన్లు జారీ చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా కొనుగోలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పంట ఉత్పత్తుల కొనుగోలు కొరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కేంద్రాల ఏర్పాటులో నిబంధనలను పాటించాలని తెలిపారు. పంట విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని, టార్పాలిన్లు, గోనె సంచులు, తేమ, తూకం యంత్రాలు అవసరమైన మేర సమకూర్చాలని, హమాలీల సంఖ్య అనుగుణంగా ఉండేలా పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హత గల రైతులకు అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా సహకార అధికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం కప్ మండల స్థాయి పోటీలు..




**జమ్మికుంట, ఫిబ్రవరి 03( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం మంగళవారం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) హేమలత హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు అత్యంత అవసరమని అన్నారు. క్రీడల వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందని తెలిపారు. అలాగే గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమి ఎదురైనప్పుడు నిరాశ చెందకుండా మరింత కృషి చేసి విజయం సాధించే దిశగా ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడా పోటీల్లో ఎంపికైన విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్‌ఎస్ కోరపల్లి ప్రిన్సిపల్ కేతిరి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత, పిడి శ్రీనివాస్, రేణుక, ప్రేమలత, ఉమ,మంగ,అప్ప, కృష్ణవేణి, ఓం ప్రకాష్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో డైవర్షన్ పాలిటిక్స్ కొనసాగుతున్నాయి...

**-మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి...**



**రామయంపేట ఫిబ్రవరి 3 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలలో టిఆర్ఎస్ జండా ఎగరడం ఖాయమని గత పది సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తుందని మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. రామయంపేట మున్సిపాలిటీలోని 12 వార్డులకు బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా విడుదల చేస్తూ వారికి బీ ఫాంలను అందజేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ కొనసాగుతున్నాయని, సర్పంచ్ ఎన్నికలలో వచ్చిన మెజార్టీ మున్సిపల్ ఎన్నికల్లో కూడా టిఆర్ఎస్ పార్టీకి వస్తుందని తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతామని భయంతోనే కేసీఆర్ పై ఇబ్బంది పెట్టే విధంగా, కష్టపూర్తంగా చర్యలతోనే సిట్ నోటీసులు ఇవ్వడం జరిగిందని కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ అని ఒకసారి, ఫోన్ టాపింగ్ అని ఒకసారి, రకరకాల కుట్రలతో కేసీఆర్ పైన అబాండశీ వేసి, కుట్రలు చేయడం జరిగిందని దీంతో ప్రజలలో బిఆర్ఎస్ పార్టీపై కేసీఆర్ పై మరింత అభిమానం పెరిగిందని, మున్సిపల్ ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థులను కూడా కొట్టాలని ఉద్దేశంతో చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్లాన్ తలకిందులుగా మారిందని ఆమె తెలిపారు, మెదక్ జిల్లాలో తూప్రాన్ నర్సాపూర్ రామయంపేట మెదక్ మున్సిపాలిటీలలో కచ్చితంగా టిఆర్ఎస్ జండా ఎగరవేయడం జరుగుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు, 10 సంవత్సరాల పాలనలో కేసీఆర్ ఫలాలు ప్రజలందరికీ అందించడం జరిగిందని రైతుల బాగు కోసం రైతుబంధు రైతు బీమా వంటి పథకాలతో రైతులను ఆదుకోవడం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం కనీసం రైతులకు రైతు బంధు కూడా వేయలేక పోయిందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి రవీందర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, పుట్టి యాదగిరి,చౌదరి సుప్రభాత రావ్,గోపరి నర్సింలు, కన్నాపురం కృష్ణ గౌడ్, మర్కు దత్తు, ఐలయ్య, సుభాష్ రాథోడ్, ఉమామహేశ్వర్, గుండ స్వామి యాదవ్, మద్దెల రమేష్, రామ్ కి, నరసింహారావు, అబ్దుల్, తో పాటు కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు

## ఉచిత పశు వైద్య శిబిరం





**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 3**సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామంలోని గేదెలు మరియు ఆవులకు గర్భ నిర్ధారణ పరీక్షలు పశు వైద్య అధికారి డా. అభిషేక్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మానస శ్రీధర్ ఉపసర్పంచ్ రాజేశ్వర్ గౌడ్ VDC అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గోపాలమిత్ర సూపర్ వైజర్ కృష్ణ, గోపాల మిత్ర రంజిత్సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ చెంద్రశేఖర్ ఆఫీస్ సబార్డినేట్ సతీష్, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముషీర్ నగర్ నూతన పాలకవర్గం వారు అధికారులతో పరిచయం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 3** సిరికొండ మండలం ముషీర్ నగర్ గ్రామ నూతన పాలక వర్గం..ఇ రోజు ఎంపీడీఓ సర్..మహేందర్ రెడ్డి గారిని,అలాగే తహసీల్దార్ సర్ గారిని..మర్యాద పూర్వకంగా కలిసి..పరిచయాలు చేసుకోవడం జరిగిందీ.. మా గ్రామీణాభివృద్ధి లో మాతో పాటు పాలుపంచుకోవాలని.. ఇరువురిని కోరుకుంటూ..పరిచయం చేసుకుని..సాళ్వతో సన్మానించడం జరిగిందీ.. ఇ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గారు,పిపావత్ లస్కర్ నాయక్ గారు,ఉప సర్పంచ్ ధోని మోహన్,వార్డు సభ్యులు గురిజెల నరేందర్,బట్టు పిరు,గుగ్లోత్ భూపాతి..గ్రామ కార్యదర్శి మెగావత్ మోహన్ గారు పాల్గొన్నారు..

## మద్యం సేవించి వాహనాలు నడపవద్దు..



**సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 3, మన వార్త ప్రతినిధి** సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం పట్టణంలో పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ముగ్గురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సిద్ధిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి ముగ్గురికి 31,500/- జరిమానా విధించారు, డ్రైవింగ్ లైసెన్స్ లేని ఒకరికి 5,000/- జరిమాన విధించారు. ఈ సందర్భంగా టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వాళ్ల ని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వాళ్ల కి ప్రమాదం రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వాళ్ల ని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం . డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడంజరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## వేములవాడ మున్సిపల్: 28 వార్డుల బీ–ఫారాలు అందజేసిన బీఆర్ఎస్ నేతలు



**వేములవాడ జనవరి 03 (మన వార్త)**వేములవాడ పురపాలక ఎన్నికల పోరు తుది ఘట్టానికి చేరుకుంది. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు 28 వార్డులకు సంబంధించిన పార్టీ అభ్యర్థుల జాబితాను అధికారికంగా ప్రకటించిన అనంతరం, పార్టీ ముఖ్య నేతలు మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు బీ–ఫారాలను అందజేశారు. వార్డుల వారీగా ఎంపిక చేసిన అభ్యర్థుల వివరాలతో కూడిన ఈ ఫారాలను మున్సిపల్ ఎలక్షన్ కోఆర్డినేటర్ గూడూరి ప్రవీణ్, సీనియర్ నాయకులు పొలాస నరేందర్ సమక్షంలో అధికారులకు సమర్పించారు.ఎఈ కార్యక్రమంలో మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు మారం కుమార్, సిరిగిరి రామచంద్రం, అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు. చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయించామని, 28 వార్డుల్లోనూ గులాబీ జెండా ఎగురవేస్తామని ఈ సందర్భంగా నాయకులు ధీమా వ్యక్తం చేశారు. బీ–ఫారాల సమర్పణతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది, అభ్యర్థులు తమ ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నారు.

## స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



**మందమర్రి, ఫిబ్రవరి 03 (మన వార్త ప్రతినిధి):**సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు ఇస్తున్న స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకొని, ఆర్థిక స్థిరత్వం సాధించాలని ఏరియా డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ లు సూచించారు. మంగళవారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో గల యోగా హాల్లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైనింగ్ తరగతులను పరిశీలించారు. అనంతరం రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహిస్తున్న బ్యూటీషియన్ తరగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు శిక్షకులతో మాట్లాడి, పలు కోర్సుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, కోర్సులు పూర్తి చేసిన తర్వాత ప్రతి ఒక్కరు స్వయం ఉపాధి మార్గం వైపు వెళ్లి, ప్రతి ఒక్కరికి మార్గదర్శకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి సేవా సమితి సభ్యులు, ఆయా తరగతుల శిక్షకులు, మహిళలు పాల్గొన్నారు.

## విద్యను నిర్లక్ష్యం చేసిన కేంద్ర బడ్జెట్

**టిజేఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్...**

**మంచిర్యాల, ఫిబ్రవరి 03 (మన వార్త ప్రతినిధి):**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ విద్యార్థుల భవిష్యత్తును పక్కన పెట్టి, విద్యారంగాన్ని కార్పొరేట్ లాభాల దిశగా నడిపించే విధంగా ఉందని



తెలంగాణ జన సమితి విద్యార్థి విభాగం, జిల్లా అధ్యక్షులు బచ్చలి ప్రవీణ్ కుమార్ మంగళవారం ప్రకటనలో విమర్శించారు. 53 లక్షల కోట్ల రూపాయలకు పైగా మొత్తం బడ్జెట్లో విద్యారంగానికి కేటాయింపులు అత్యంత తక్కువగా ఉండటం ఆందోళనకరమన్నారు. విద్యకు కనీసం 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించడం విద్యపై నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోందని ఆరోపించారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ, యువతకు ఉపాధి కల్పించే స్పష్టమైన కార్యాచరణ ఈ బడ్జెట్లో కనిపించడంలేదని తెలిపారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలుకాకపోవడంతో నిరుద్యోగ యువత తీవ్ర నిరాశలో ఉందన్నారు. నిత్యావసర వస్తువులపై జీఎస్టీ భారాన్ని తగ్గించకపోవడం వల్ల సామాన్య ప్రజలపై మరింత ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. వికసిత్ భారత్ నినాదాలకు విరుద్ధంగా, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు మౌలిక వసతుల కొరత, అధ్యాపకుల ఖాళీలతో ఇబ్బందులు పడుతున్నా, వాటి అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. నూతన విద్యా విధానంలో ఉన్న లోపాలపై ఇప్పటికీ స్పష్టత లేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విభజన హామీల ప్రకారం రాష్ట్రానికి కేటాయించాల్సిన, ఐఐటి, ఐఐఎం, జాతీయ విద్యాసంస్థలు, నవోదయ పాఠశాలల ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం తెలంగాణ పట్ల వివక్షను సూచిస్తోందని ఆరోపించారు. ఈ బడ్జెట్ విద్యార్థులు, నిరుద్యోగ యువత ఆకాంక్షలకు పూర్తిగా వ్యతిరేకమని, విద్యారంగానికి తగిన నిధులు కేటాయిస్తూ బడ్జెట్‌ను పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురు చూపు..

**జమ్మికుంట/హుజురాబాద్ ఫిబ్రవరి 03( మన వార్త ప్రతినిధి):**హుజురాబాద్ మండలంలోని కనకలగిద్ద గ్రామానికి చెందిన బ్రెయిన్ లో బ్లెడ్ స్లాట్ వ్యాధి తో తీవ్ర అనారోగ్యానికి గురి అయిన కొత్తూరి సువర్ణ–జీవన్ కుమార్ కు హుజురాబాద్ బీసీ జేఏసీ, గౌరీశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు వారి స్వగృహానికి వెళ్లి ఆర్థిక సహాయము అందించడం జరిగినది. ఈ సందర్భంగా



బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. పేద కుటుంబానికి చెందిన కొత్తూరు జీవన్ కుమార్ లక్షల రూపాయలు అప్పుగా తెచ్చి గత సంవత్సరము హైదరాబాద్ లోని కేర్ హాస్పిటల్లో మెరుగైన శస్త్ర చికిత్స చేయించినప్పటికీ తన భార్య కొత్తూరి సువర్ణ పూర్తిగా కోలుకోలేదని ఆవేదన వ్యక్తం చేయడం చాలా బాధగా ఉందన్నారు. ఈ విషయం తెలుసుకున్న తాము వారి కుటుంబాన్ని సందర్శించి మా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించినప్పటికీ అనారోగ్యంతో బాధపడుతూ, లేవలేని స్థితిలో ఉన్నటువంటి కొత్తూరి సువర్ణ కుటుంబాన్ని ఆదుకోవ డానికి దాతలు, సంఘ సేవకులు సహృదయంతో ముందుకు రావాలని కోరుతూ 9492300284 సెల్ నెంబర్ కు విరాళాలు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచుల ఫోరం హుజురాబాద్ మండలం అధ్యక్షులు వన్నాల శివాజీ, గౌరిశెట్టి మధురమ్మ ట్రస్ట్ నిర్వాహకులు గౌరీశెట్టి జగదీశ్వర్, బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శిఇప్పకాయల సాగర్, తాళ్లపల్లి అమరేందర్, పల్లె సతీష్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 13వ వార్డు జవాజి రామస్వామి యాదవ్ కు బిఫామ్ ఇస్తున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాజీ చైర్మన్ హెడ్మా సత్యం



కల్వకుర్తి మున్సిపాలిటీ బీఆర్ఎస్ 13 వ వార్డు అభ్యర్థి జవాజి రామస్వామి యాదవ్ కు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాజీ చైర్మన్ హెడ్మా సత్యం బిఫామ్ అందజేత. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు 420 అని కాంగ్రెస్ పార్టీని కల్వకుర్తి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ మీ ముఖ్యమంత్రిగా చేసుకోవడానికి కల్వకుర్తి ప్రజలు కంకణం కట్టుకొని మరి ముందుకు వస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ అన్ని వార్డులలో భారీ మెజారిటీతో గెలుపొందుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తలసాని జనార్దన్ రెడ్డి. 21 వార్డ్ మాజీ కౌన్సిలర్ సైదుల్ గౌడ్. విశ్వనాథం. శ్రీధర్. శ్రీకాంత్. ప్రశాంత్. మధు. సాయి వినీల్. అనిల్. అఖిలేష్. రాహుల్. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి ఎంపీడీవో ప్రవీణ్ కి సమ్మె నోటీసు అందజేసిన గ్రామ పంచాయతీ కార్మికులు

**బెజ్జంకి, ఫిబ్రవరి 3( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల ఎంపీడీవో కడివేర్గు ప్రవీణ్ కి గ్రామపంచాయతీ కార్మికులకు సమ్మె నోటీసుని అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు జిల్లా నాయకులు తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ



ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నామని ఈ సమ్మెను విజయవంతం చేయాలని కోరుతున్నాం, కేంద్ర ప్రభుత్వము 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టులను తీసుకొచ్చిందని దీనివల్ల కార్మిక వర్గం తీవ్రమైన సంక్షోభంలోకి పోతుందని అన్నారు పంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి. వేతనాలకు బడ్జెట్ కేటాయించాలి. గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి, పంచాయితీ సిబ్బందిని కూడా 2వ పిఆర్ సీ పరిధిలోకి తీసుకురావాలి., పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు ఇన్స్యూరెన్స్, ఈఎస్ఐఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి, పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి, ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలని,అలాగే వేతనాలు చెల్లించాలని పంచాయితీల అవసరాల ప్రాతిపాదికన కార్మికుల సంఖ్యను పెంచాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలాలు కేటాయించాలని,అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలి,మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ.10,000/–లు కాకుండా రూ.20,000/–లు ఇవ్వాలి,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ కార్యదర్శి శివకుమార్ , లక్ష్మణ్ సిఐటియు నాయకులు సంఘ ఎల్లయ్య , బోనగిరి లింగం , వినోద్, సంపత్, స్వామి, మల్లేశం, లక్ష్మణ్ ,పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం ధర్నా రాస్తారోకో చేపట్టిన రైతులు...



**చిన్న శంకరంపేట ఫిబ్రవరి 3 ( మన వార్త ప్రతినిధి)** చిన్నశంకరంపేట మండలంలోని గవ్వలపల్లి చౌరస్తాలో మెదక్ – చేగుంట ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టారు. ఉదయం నుంచి యాప్ లో యూరియా బుక్ కావడంలేదని రైతులు ఆందోళనకు దిగారు. ఏఓ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ నారాయణ గౌడ్ రైతుల వద్దకు చేరుకుని సముదాయించారు. మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ యూరియా బస్తాల కోసం రైతులకు టోకేన్లను అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు రాస్తారోకో విరమించి టోకేన్ల కోసం క్యూలైన్ నిలుచున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా అందించాలని వరి నాట్లు వేసి యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలిపారు.

## అన్నీ తానై గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్న గజవాడ...



**రామయంపేట ఫిబ్రవరి 3 ( మన వార్త ప్రతినిధి)** రామాయంపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఒకటవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గజవాడ లావణ్యను ప్రకటించడంతో ఏడవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కాంగ్రెస్ బలపరిచిన వ్యక్తి గజవాడ నాగరాజు అన్ని తానై అన్ని వార్డులలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నాడు, రామాయంపేట మున్సిపాలిటీ లోని 1వ వార్డు అభ్యర్థి గజవాడ లావణ్య నాగరాజు గుప్తా, 4వ వార్డు అభ్యర్థి బైరం స్వప్న కుమార్, 5వ వార్డు అభ్యర్థి పుష్పాంజలి రమేష్ రెడ్డి, 7వ వార్డు అభ్యర్థి గజవాడ నాగరాజు,ల గెలుపుకోసం కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం జోరందుకుంది కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో వార్డు ఇన్చార్జిలు రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, గజవాడ నాగరాజు రమేష్ రెడ్డి, లు మాట్లాడుతూ 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రామాయంపేట మున్సిపాలిటీ పూర్తిగా అభివృద్ధిలో వెనుకబడిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటైన రెండు సంవత్సరాల లోనే రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో మంజూరు చేయించి అభివృద్ధి చేపట్టడం జరిగిందని రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారన్నారు, రామాయంపేట మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కేవలం అది కాంగ్రెస్తోనే సాధ్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తున్నారని, రామాయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు చింతల స్వామి, మహిపాల్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాజు రెడ్డి, చిరంజీవి, రాజాసింగ్, విప్లవ కుమార్, రాజశేఖర్ రెడ్డి,

## మధిర మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం నేతలు : మౌలానా షేక్ ముజాహిద్–షేక్ హుస్సేన్...**

**మధిర ఫిబ్రవరి3 మన వార్త** మధిర మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతును ప్రకటించింది.ఈ మేరకు మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కుని తన



క్యాంపు కార్యాలయంలో ఐక్య సంఘం బృందం కలిసింది.అంతకుముందు కాంగ్రెస్ పార్టీతో ఐక్య సంఘం జరిపిన చర్చల్లో మున్సిపాలిటీలో వార్డులో కౌన్సిలర్ గా ముస్లింలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరినట్లు అందుకు అనుగుణంగా ముస్లింలకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 13వ వార్డు కేటాయించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మౌలానా షేక్ ముజాహిద్, షేక్ హుస్సేన్ సాహెబ్ మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి ముస్లిం ఐక్య సంఘం కార్యకర్తలు సైనికుల్లా విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు.మధిర మున్సిపాలిటీలో ముస్లింలకు ప్రాధాన్యత కల్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ రషీద్,షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, అబ్దుల్ హమీద్, షేక్ మస్తాన్,షేక్ గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా తరలిస్తున్న

## బోలేర వాహనాన్ని పట్టుకున్న కోహెడ పోలీసులు



**కోహెడ, ఫిబ్రవరి 3( మన వార్త ప్రతినిధి )**నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని వింజపల్లి గ్రామ శివారులో గల మోయతుమ్మెద వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఒకటి బొలెరో, లోడ్ తో అక్రమంగా ఇసుకను తీసుకువెళ్తున్నారని సమాచారం రాగా వెంటనే వింజపల్లి గ్రామ లోనికి వెళ్ళగానే మాకు ఎదురుగా ఒక బోలేరో వస్తున్న బొలెరో వాహనం యొక్క నెంబర్.టిజీ 36-టి ఏ-5714 గీకురు రమేష్, తండ్రి బాలరాజు గ్రామం వింజపల్లి, కోహెడ మండలం , గల దానిని పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కోహెడ ఎస్సై పి అభిలాష్ గారు మాట్లాడుతూ ఎవరైనా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని కోహెడ ఎస్సై అభిలాష్ తెలిపారు.

# ప్రమాదకరంగా గుంత..



**జమ్మికుంట, ఫిబ్రవరి 03( మన వార్త ప్రతినిధి):**బిడ్జి కింద కూడలి లో గుంత ఏర్పడి ప్రమాదకరంగా తయారైంది. ఐ ఓ సీ పెట్రోల్ బంకు సమీపంలో హౌసింగ్ బోర్డు,అంబేద్కర్ కాలనీకి వెళ్లే దారిలోని బ్రిడ్జి కూడలిలో పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా తయారైంది. వాహనదారులు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇటు వైపునుండి అటు వైపుకు వెళ్ళాల్లె క్రమంలో గుంతలో వాహనాలు పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.రాత్రి వెళ్ళాల గుంత కనిపించక పోవడంతో పెను ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు,ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి గుంతను పూడిచివేసి ప్రమదాలు జరగకుండా చూడాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.


## హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తున్నాం



**- అభ్యర్థులకు దిశా-నిర్దేశం చేసిన ప్రణవ్...**
**- గెలుపే మన లక్ష్యం...**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను కొనసాగించామనీ దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి,వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఉచిత బస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళు లాంటి అనేక సంక్షేమ పథకాలు అందజేశామని ఈ పథకాలను ప్రజలకు చెప్పాలని సూచించారు.ఎవ్వరూ అజాగ్రత్తగా ఉండొద్దని,గట్టిగా కష్టపడి విజయతీరాలకు చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ అభ్యర్థులు,నాయకులు పాల్గొన్నారు.

## రోజు ఎన్ని గంటలు పడుకుంటే ఆరోగ్యానికి మంచిది?



**డెస్క్,** నిద్ర ఆరోగ్యానికి మూలస్తంభం శరీరం, మనసు సక్రమంగా పనిచేయాలంటే సరైన నిద్ర అత్యంత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. నిద్రలేమి ఉంటే అలసట, చిరాకు, ఏకాగ్రత లోపం మాత్రమే కాకుండా దీర్ఘకాలంలో గుండె సమస్యలు, షుగర్, రక్తపోటు వంటి వ్యాధుల ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు. నిద్ర అనేది విశ్రాంతి మాత్రమే కాదు; శరీరం తనను తాను మరమ్మతు చేసుకునే సమయమని వారు స్పష్టం చేస్తున్నారు.సరైన నిద్ర వల్ల లభించే లాభాలు సరిపడా నిద్ర తీసుకుంటే మెదడు చురుకుగా పనిచేస్తుందని, జ్ఞాపకశక్తి మెరుగుపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రోగనిరోధక శక్తి పెరగడం, బరువు నియంత్రణలో ఉండటం, హార్మోన్ల సమతుల్యత కాపాడటం వంటి ప్రయోజనాలు నిద్ర వల్ల లభిస్తాయని పేర్కొంటున్నారు. అలాగే నిద్ర నాణ్యత బాగుంటే స్ట్రెస్ తగ్గి, మనసు ప్రశాంతంగా ఉ ంటుందని మానసిక నిపుణులు సూచిస్తున్నారు.నిద్ర నాణ్యత కూడా అంతే ముఖ్యం ఎన్ని గంటలు పడుకున్నామన్నదే కాదు, నిద్ర నాణ్యత కూడా ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు. రాత్రి ఆలస్యంగా మొబైల్, టీవీ చూడటం వల్ల నిద్ర భంగం అవుతుందని హెచ్చరిస్తున్నారు. రోజూ ఒకే సమయానికి పడుకోవడం, ఒకే సమయానికి లేవడం అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. పడుకునే ముందు కాఫీ, బలమైన టీ వంటి పానీయాలు తగ్గించడం, గది ప్రశాంతంగా ఉంచడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుందని చెబుతున్నారు. సరైన గంటలు, సరైన అలవాట్లతో నిద్రను జీవన భాగం చేసుకుంటే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# మొబైల్ రేడియేషన్ అవగాహనతోనే ఆరోగ్య రక్షణ



**హైదరాబాద్,**నేటి కాలంలో మొబైల్ ఫోన్ మన జీవితంలో విడదీయలేని భాగంగా మారింది. మాట్లాడటం, చదవడం, పని చేయడం, వినోదం సాధనంగా మారిన మొబైల్ వినియోగం గంటలకొద్దీ కొనసాగుతోంది. అయితే మొబైల్ నుంచి వెలువడే రేడియేషన్ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందా? అనే ప్రశ్నపై చాలామందిలో ఆందోళన పెరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. సరైన అవగాహన లేకపోవడం వల్ల అనవసర భయాలు కూడా పెరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు.మొబైల్ రేడియేషన్ అంటే ఏమిటి?మొబైల్ ఫోన్లు పనిచేసే సమయంలో రేడియో ఫ్రీక్వెన్సీ తరంగాలను విడుదల చేస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇవి అయోనైజింగ్ కాని రేడియేషన్ కిందకు వస్తాయని, ఎక్స్‌రేలు వంటి తీవ్ర రేడియేషన్‌లతో పోలిస్తే ఇవి తక్కువ శక్తి కలిగినవని వివరిస్తున్నారు. అయినప్పటికీ ఫోన్‌ను ఎక్కువసేపు చెవికి దగ్గరగా ఉంచడం, శరీరానికి అతుక్కునేలా మోసుకోవడం వల్ల దీర్ఘకాల ప్రభావాలపై పరిశోధనలు కొనసాగుతున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు.- ఎక్కువ వినియోగంతో వచ్చే సమస్యలు ఎక్కువసేపు మొబైల్ ఉపయోగించే వారిలో తలనొప్పి, కళ్ల మంట, నిద్రలేమి, ఏకాగ్రత లోపం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళ నిద్రకు ముందు మొబైల్ వాడటం వల్ల మెదడు విశ్రాంతి పొందక నిద్ర నాణ్యత తగ్గుతుందని హెచ్చరిస్తున్నారు. మొబైల్‌ను నేరుగా చెవికి పెట్టుకుని ఎక్కువసేపు మాట్లాడటం వల్ల చెవి ప్రాంతంలో వేడి పెరగడం, అసౌకర్యం కలగడం కూడా గమనిస్తున్నామని నిపుణులు పేర్కొంటున్నారు.జాగ్రత్తలే ఉత్తమ పరిష్కారం మొబైల్ రేడియేషన్‌ను పూర్తిగా తప్పించుకోవడం సాధ్యం కాకపోయినా, దాని ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. మాట్లాడేటప్పుడు స్పీకర్ లేదా ఇయర్‌ఫోన్స్ వాడటం, అవసరం లేనప్పుడు మొబైల్‌ను శరీరానికి దూరంగా ఉంచడం, నిద్ర సమయంలో మొబైల్‌ను పక్కన పెట్టకపోవడం మంచిదని చెబుతున్నారు. పిల్లలకు మొబైల్ వినియోగాన్ని పరిమితం చేయడం, పని,వినోదం మధ్య సమతుల్యం పాటించడం కూడా అవసరమని సూచిస్తున్నారు. అవగాహనతో కూడిన వినియోగమే మొబైల్ రేడియేషన్ ప్రభావాల నుంచి ఆరోగ్యాన్ని కాపాడే మార్గమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## అతిగా టీవీ చూడటం వల్ల పెరుగుతున్న ఆరోగ్య సమస్యలు



**డెస్క్,** నేటి జీవనశైలిలో టీవీ ప్రతి ఇంట్లో ప్రధాన వినోద సాధనంగా మారింది. వార్తలు, సీరియళ్లు, సినిమాలు, క్రీడలు అంటూ రోజులో చాలాసేపు టీవీ ముందు గడిపే అలవాటు పెరిగిందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే అతిగా టీవీ చూడటం వల్ల కళ్ల మంట, చూపు మసకబారడం, తలనొప్పి, నిద్రలేమి, మెడ వెన్నునొప్పులు వంటి సమస్యలు పెరుగుతున్నాయని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పిల్లల్లో ఏకాగ్రత లోపం, శారీరక చురుకుదనం తగ్గడం వంటి ప్రభావాలు కనిపిస్తున్నాయని పేర్కొంటున్నారు.రోజుకు ఎంతసేపు టీవీ చూడాలి?ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారం పెద్దవారు రోజుకు గరిష్టంగా 1 నుంచి 2 గంటల వరకు మాత్రమే టీవీ చూడటం మంచిదని చెబుతున్నారు. పిల్లల విషయంలో ఈ సమయం మరింత పరిమితంగా ఉండాలని సూచిస్తున్నారు. చిన్నపిల్లలు రోజుకు గంటకు మించకుండా టీవీ చూడటం ఉత్తమమని, వీలైనంత వరకు అవుట్‌డోర్ ఆటలు, చదువు, ఇతర కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు అంటున్నారు. నిరంతరం గంటలకొద్దీ టీవీ చూడటం వల్ల శరీరానికి, మనసుకు రెండింటికీ నష్టం కలుగుతుందని హెచ్చరిస్తున్నారు.టీవీ ఎంత దూరం నుంచి చూడాలి?టీవీని చాలా దగ్గర నుంచి చూడటం కళ్లపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తుందని నేత్ర వైద్యులు చెబుతున్నారు. సాధారణంగా టీవీ స్క్రీన్ పరిమాణాన్ని బట్టి దూరం నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు. సగటున టీవీ స్క్రీన్ పరిమాణానికి 5 నుంచి 7 రెట్లు దూరంలో కూర్చోవడం మంచిదని నిపుణుల అభిప్రాయం. అంటే 32 అంగుళాల టీవీ అయితే సుమారు 6 నుంచి 8 అడుగుల దూరం, పెద్ద స్క్రీన్‌లకు మరింత దూరం అవసరమని చెబుతున్నారు. అలాగే టీవీ స్క్రీన్ కళ్ల స్థాయిలో లేదా కళ్లకంటే కొద్దిగా దిగువన ఉండేలా అమర్చుకోవడం మంచిదని సూచిస్తున్నారు.జాగ్రత్తలు పాటిస్తే టీవీ వినోదం సురక్షితం టీవీ చూసే సమయంలో ప్రతి 20 నుంచి 30 నిమిషాలకు ఒకసారి కళ్లకు విశ్రాంతి ఇవ్వాలని వైద్యులు సూచిస్తున్నారు. లేచి నడవడం, దూరంగా చూడడం, కళ్లను మూసి కొద్దిసేపు విశ్రాంతి ఇవ్వడం మేలు చేస్తుందని చెబుతున్నారు. చీకటిలో టీవీ చూడకూడదని, గదిలో సరైన వెలుతురు ఉండాలని హెచ్చరిస్తున్నారు. సరైన సమయం, సరైన దూరం పాటిస్తే టీవీ వినోదం ఆరోగ్యానికి హానికరం కాకుండా ఉంటుంది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## 'ధురంధర్ 2' టీజర్ విడుదల మార్చి 19 నుంచి ప్రతీకార గర్జన!



**ముంబై** బాక్సాఫీస్ వద్ద సంచలన రికార్డులు సృష్టించిన ధురంధర్ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందుతున్న ధురంధర్ 2పై తాజాగా అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్ర టీజర్‌ను మేకర్స్ విడుదల చేయడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ప్రతీకారమే ప్రధానంగా సాగనున్న కథాంశంతో ఈ రెండో భాగాన్ని తెరకెక్కించినట్లు టీజర్ స్పష్టంగా చెబుతోంది. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన తొలి భాగం ప్రపంచవ్యాప్తంగా రూ. 1300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే స్థాయిని మించి మరింత పవర్‌ఫుల్ యాక్షన్, ఎమోషనల్ డ్రామాతో రెండో భాగం రూపొందినట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పించేలా ఉన్నాయని సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. మొదటి భాగంపై వచ్చిన విమర్శలను దృష్టిలో పెట్టుకుని, ఈ సీక్వెల్‌ను మరింత గ్రాండ్‌గా, బలమైన కథనంతో తెరకెక్కించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. మార్చి 19 నుంచి ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం టీజర్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో కొనసాగుతుండగా, ధురంధర్ 2 మరోసారి బాక్సాఫీస్‌ను షేక్ చేయడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## పాప్ దిగ్గజం బయోపిక్ 'మైఖేల్' ట్రైలర్ విడుదల




**హైదరాబాద్** పాప్ సంగీత ప్రపంచాన్ని శాసించిన మైఖేల్ జాక్సన్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్ 'మైఖేల్' ట్రైలర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ ట్రైలర్ విడుదలతో ప్రపంచవ్యాప్తంగా మైఖేల్ అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. ఈ చిత్రంలో మైఖేల్ జాక్సన్ పాత్రను ఆయన సొంత మేనల్లుడు జాఫర్ జాక్సన్ పోషించడమే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ట్రైలర్‌లో జాఫర్ హావభావాలు, నడక, డ్యాన్స్ మూమెంట్స్, బాడీ లాంగ్వేజ్ అచ్చం మైఖేల్‌ను గుర్తు చేసేలా ఉండటంతో అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా మైఖేల్ చిన్ననాటి జీవితం నుంచి గ్లోబల్ సూపర్ స్టార్‌గా ఎదిగిన ప్రయాణాన్ని, ఆయన ఎదుర్కొన్న వ్యక్తిగత సవాళ్లు, కుటుంబ నేపథ్యంలో చోటు చేసుకున్న సంఘటనలను భావోద్వేగంగా చూపించబోతోంది. ముఖ్యంగా తండ్రి జో జాక్సన్‌తో ఉన్న సంక్లిష్ట సంబంధాలు, సంగీత ప్రపంచంలో మైఖేల్ సాధించిన అపూర్వ విజయాలు ట్రైలర్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయని అభిమానులు సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా దర్శకత్వం వహించగా, మైఖేల్ తల్లిదండ్రుల పాత్రల్లో కోల్మన్ డొమింగో, నియా లాంగ్ నటించారు. ఏప్రిల్ 24న ఈ బయోపిక్ ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. మైఖేల్ జీవితం తెరపై ఎలా ఆవిష్కృతమవుతుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## అప్పుడు హాకీ ఇప్పుడు క్రికెట్ అరుదైన ఘనత సాధించిన ఇటలీ కెప్టెన్



**ముంబై** క్రీడా చరిత్రలో అరుదైన ఘనత నమోదైంది. ఒకే ఆటగాడు వేర్వేరు దేశాల తరఫున, వేర్వేరు క్రీడల్లో ప్రపంచకప్ టోర్నీల్లో పాల్గొనడం ఇదే తొలిసారి కావడం విశేషం. దక్షిణాఫ్రికా మూలాలున్న వేన్ మ్యాడ్‌సన్ ఇప్పుడు ఇటలీ జాతీయ జట్టుకు కెప్టెన్‌గా టీ20 ప్రపంచకప్‌లో బరిలోకి దిగుతున్నాడు. ఇరవై సంవత్సరాల క్రితం దక్షిణాఫ్రికా తరఫున హాకీ ప్రపంచకప్ ఆడిన అతడు, ఇప్పుడు క్రికెట్ ప్రపంచకప్‌లో ఇటలీకి నాయకత్వం వహించనున్నాడు. 2006లో కేవలం 22 ఏళ్ల వయసులోనే దక్షిణాఫ్రికా హాకీ జట్టులో చోటు దక్కించుకున్న మ్యాడ్‌సన్ ఆ ప్రపంచకప్‌లో ఆడాడు. ఆ టోర్నీలో దక్షిణాఫ్రికా ఐదు మ్యాచ్‌లు ఆడి మూడు ఓటములు, రెండు డ్రాలతో నిరాశపరిచింది. భారత్‌తో 1–1, దక్షిణ కొరియాతో 2–2తో మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. 11వ స్థానం కోసం భారత్‌తో జరిగిన ప్లే ఆఫ్‌లో 0–1తో ఓడి చివరి స్థానంలో నిలిచింది. హాకీ ప్రపంచకప్‌కు ముందే మ్యాడ్‌సన్ దక్షిణాఫ్రికా క్రికెట్‌లో ఫస్ట్‌క్లాస్, లిస్ట్ ఏ మ్యాచ్‌లు ఆడాడు. అనంతరం ఇంగ్లండ్‌కు వెళ్లి డర్బీషైర్ జట్టుకు సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించాడు. ఆ క్రమంలో ఇంగ్లండ్ తరఫున ఆడే అర్హత కూడా సంపాదించాడు. అయితే దక్షిణాఫ్రికా గానీ, ఇంగ్లండ్ గానీ అతడికి అంతర్జాతీయ క్రికెట్‌లో అవకాశమివ్వలేదు. 2023 జూలైలో జెర్సీతో జరిగిన మ్యాచ్ ద్వారా మ్యాడ్‌సన్ ఇటలీ తరఫున అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఇప్పటివరకు 219 టీ20 మ్యాచ్‌లు ఆడిన అతడు 5,516 పరుగులు సాధించాడు. ఇందులో రెండు సెంచరీలు, 35 అర్ధశతకాలు ఉన్నాయి. ఇటలీ జట్టు ఇప్పటికే వార్మప్ మ్యాచ్‌లో కెనడాను ఓడించి శుభారంభం చేసింది. ఇదే ఊపును ప్రపంచకప్‌లో కొనసాగించాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## పాక్ జెర్సీపై ఐఎస్ఐ చిహ్నమా..




**ముంబై** టీ20 ప్రపంచకప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడబోమని ప్రకటించి ఇప్పటికే తీవ్ర వివాదాల్లో చిక్కుకున్న పాకిస్థాన్ మరో కొత్త అంశంతో వార్తల్లో నిలిచింది. టోర్నీ కోసం పాకిస్థాన్ జట్టు సిద్ధం చేసిన కొత్త జెర్సీపై ముద్రించిన చిహ్నం ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. ఆకుపచ్చ రంగు జెర్సీ మధ్యభాగంలో నల్ల రంగులో మార్ఖోర్ అటవీ మేక చిత్రాన్ని ముద్రించడంపై నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. మార్ఖోర్ పాకిస్థాన్ జాతీయ జంతువుగా గుర్తింపు పొందింది. అయితే ఇదే చిహ్నాన్ని ఆ దేశ గూఢచర్య సంస్థ ఐఎస్ఐ కూడా తమ లోగోగా ఉపయోగిస్తుండటంతో ఈ వివాదం మరింత ముదిరింది. జాతీయ జట్టుకు సంబంధించిన క్రీడా జెర్సీపై గూఢచర్య సంస్థను గుర్తు చేసే చిహ్నం వాడటం సరికాదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు ఇది ఉద్దేశపూర్వక చర్య అంటూ ఆరోపిస్తుండగా, మరికొందరు ఇది క్రీడలను రాజకీయాలతో ముడిపెట్టడమేనని మండిపడుతున్నారు. హిమాలయాలు, కారకోరం పర్వత శ్రేణుల్లో కనిపించే మార్ఖోర్ ప్రపంచంలోనే అతిపెద్ద అటవీ మేకగా గుర్తింపు పొందింది. జమ్మూకశ్మీర్, ఆఫ్ఘనిస్థాన్ ప్రాంతాల్లో కూడా ఈ మేకలు కనిపిస్తాయి. పాకిస్థాన్ ఈ జంతువును తమ జాతీయ చిహ్నంగా ప్రకటించినప్పటి నుంచే వివిధ ప్రభుత్వ సంస్థలు దీన్ని తమ గుర్తుగా ఉపయోగిస్తున్నాయి. ఇప్పుడు అదే చిహ్నం క్రికెట్ జెర్సీపై కనిపించడంతో అంతర్జాతీయంగా విమర్శలు వస్తున్నాయి. ఒకవైపు భారత్‌తో మ్యాచ్ బహిష్కరణపై అంతర్జాతీయ క్రికెట్ మండలి ఆగ్రహం వ్యక్తం చేస్తుండగా, మరోవైపు ఈ జెర్సీ వివాదం పాకిస్థాన్‌కు కొత్త తలనొప్పిగా మారింది. క్రీడల వేదికపై ఇలాంటి సంకేతాలు ఎంతవరకు సమంజసం అనే చర్చ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com